క్లుప్తంగా

'కంటి' శిబిరం ప్రారంభం



జక్రాన్‌పల్లి: కొలిప్యాక్‌లో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని మాజీ ఎంపీపీ దీకొండ హరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ ఆత్మూర్ గంగు, ఉపసర్పంచ్ అజయ్, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అరుణోదయ రామారావు వర్ధంతి



సిరికొండ: గడ్కోల్‌లో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అరుణోదయ రామారావు 4వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్ల్ మార్క్స్, భూమేష్, సాయన్న, కృష్ణ, గులాంహుస్సేన్ పాల్గొన్నారు.

నగరంలో..



ఖలీల్‌వాడి: కారల్ మార్క్స్ 205వ జయంతి, అరుణోదయ రామారావు 4వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని కోటగల్లీ ఎన్ఆర్ భవన్‌లో న్యూడెమోక్రసీ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు జన్నారపు రాజేశ్వర్, దేశెట్టి సాయిరెడ్డిలు మాట్లాడారు. దేశంలో పీడిత ప్రజలు విముక్తి కావడానికి కమ్యూనిస్ట్ సిద్ధాంతమే ఏకైక మార్గమని, కార్ల్ మార్క్స్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలన్నారు. న్యూ డెమోక్రసీ, అరుణోదయ నాయకులు శివకుమార్, బండమీద నర్సయ్య, గోపాల్ , శంకర్, దేవిక, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ పీఎస్ తనిఖీ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం నిజామాబాద్ ఏసీపీ కిరణ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల వివరాలను ఎస్సై మహేష్‌ను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. ఆయన వెంట సీఐ సురేందర్‌రెడ్డి ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ



సుభాష్‌నగర్: నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రేడ్–2 సెక్రటరీగా ఇటీవల పదోన్నతి పొందిన విజయ్ కిషోర్ శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీలో పంట ఉత్పత్తులను విక్రయించిన రైతులకు అనుకూలమైన ధరలు దక్కేలా చర్యలు చేపడుతామని తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది విజయ్ కిషోర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సిబ్బంది ధర్‌సింగ్, చారి, కిషన్, స్వామి, రాజు, శ్రీనివాస్, బాల్‌రాజ్, శంకర్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో బుద్ధ జయంతి



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పాముల బస్తీలో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు అనంపల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం బుద్ధ పూర్ణిమ సందర్భంగా బుద్ధ జయంతి జరిపారు. జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ.. బుద్ధుడి బోధనలు వింటూ వారి అడుగుజాడలలో నడవాలన్నారు. బుద్ధుని సూక్తులను తెలియజేశారు. బుద్ధ వందనం సమర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, మాల మహానాడు ఉపాధ్యక్షులు, పాముల బస్తి నూతన అధ్యక్షులు బత్తుల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

అవసరం లేని చోట పనులు

- రూ. 6.5 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం
- ఓ వెంచర్ కోసమేనని ఆరోపణలు
- నగరంలో రోడ్లు అధ్వానంగా ఉన్నా పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



వినాయక్‌నగర్ ప్రాంతంలో వెంచర్ కోసం నిర్మిస్తున్న బ్రిడ్జి

నిజామాబాద్‌నాగారం: నగరంలో చాలా చోట్ల రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. నగరవాసులు నడక సాగించడానికి నానా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. వీటిని బాగు చేయడానికి ఇటు అధికారులు.. అటు ప్రజాప్రతినిధులు మీన మేషాలెక్కిస్తున్నారు. కానీ ఓ వెంచర్ కోసం ఏకంగా రూ. 6.5 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. నగరంలో అధ్వానంగా ఉన్న రోడ్లు వందల సంఖ్యలో ఉన్నాయి. కనీసం మొరం, కంకర వేయని రోడ్లు లెక్కలేనన్ని ఉన్నా ఆ వైపు సంబంధిత అధికారులు కన్నెత్తి చూడరు. నగరంలో కొత్త కొత్త కాలనీలు వెలుస్తున్నాయి. ఒక్కో కాలనీలో వందల సంఖ్యలో జనాభా పెరిగినా, రోడ్లు వేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. అధికారుల లెక్కల ప్రకారం నగరంలో మొత్తం రోడ్ల పొడవు 1174 కిలోమీటర్లు, ఇందులో సీసీ రోడ్లు 415 కిలోమీటర్లు, బీటీ రోడ్లు రోడ్లు 548 కిలోమీటర్లు, 450 కి.మీల కచ్చా రోడ్లు ఉన్నాయి. ఇవి కాకుండా గుర్తించలేని రోడ్లు చాలానే ఉన్నాయి. కనీసం కచ్చా రోడ్లపై సీసీ, బీటీ వేయడానికి అధికారులు ముందుకు రావడం లేదని నగరవాసులు ఆరోపిస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఓట్ల సమయంలో మాత్రం వస్తారని, రోడ్లు బాగు చేయడానికి మాత్రం ముందుకు రావడం లేదని ఆవేదన చెందుతున్నారు.

శివారు కాలనీలపై చిన్నచూపు

వినాయక్‌నగర్ ప్రాంతంలో వెలిసిన ఓ ప్రధాన వెంచర్ కోసం ఆగ మేఘాల మీద బ్రిడ్జి నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు, అధికారులు రూ.6.5 కోట్లు సాంక్షన్ చేశారు. పబ్లిక్‌హెల్త్ అధికారులు ఇప్పటికే పనులు చేపట్టి నాలుగు నెలలవుతుంది. మరో మూడు నెలల్లో పూర్తి చేయడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. శివారుకాలనీలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా..ఇప్పటికీ సరైన రోడ్లు లేకపోవడం గమనర్హం.

> **బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి**
>
> రూ.6.5 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నాం. ఇప్పటికే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మరో మూడు నెలల్లో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మాణం సాగుతుంది.
>
> – తిరుపతి, పబ్లిక్ హెల్త్ ఈఈ

వెల్‌నెస్ సెంటర్ మార్పు

- హర్షం వ్యక్తం చేసిన విశ్రాంత ఉద్యోగులు, జర్నలిస్టులు



కొత్త భవనంలో వెల్‌నెస్ సెంటర్

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నాల్గవ అంతస్తులో కొనసాగుతున్న వెల్‌నెస్ సెంటర్‌ను ఆసుపత్రి ఆవరణలోనే కిందకు మార్చారు. గతంలో వెల్‌నెస్ సెంటర్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం వెనుక ఉన్న రెవెన్యూ గెస్ట్‌హౌస్‌లో ఉండగా, అభివృద్ధి పనుల్లో భాగంగా ఈ భవనాన్ని కూల్చటంతో 5 నెలల క్రితం ప్రభుత్వ ఆసుపత్రి నాలుగో అంతస్తులోకి మార్చారు. దీంతో జర్నలిస్టులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారు. వెల్‌నెస్ సెంటర్‌ను మరోచోటుకు మార్చాలని అప్పటి కలెక్టర్ నారాయణరెడ్డికి, ప్రస్తుత కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పలు వినతులిచ్చారు. వెల్‌నెస్ సెంటర్‌ను రెండురోజుల క్రితం కలెక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలతో వెల్‌నెస్‌ను పట్టణ నిరాశ్రయుల కేంద్రంలోకి మార్చారు. నాలుగో అంతస్తు నుంచి కిందకు మార్చటంతో వృద్ధులు, జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎలాంటి అపోహలొద్దు



పరిశీలిస్తున్న అలుక కిషన్, విశ్రాంత ఉద్యోగులు

సుభాష్‌నగర్: విశ్రాంత ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్‌పై ఎలాంటి అపోహలొద్దని, అందరికీ అనుకూలమైన శాశ్వత భవనంలోకి త్వరలోనే మారుస్తామని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా ఆస్పత్రిలోగల గ్రౌండ్‌ఫ్లోర్‌లో నిర్వహిస్తున్న వెల్‌నెస్ సెంటర్‌ను విశ్రాంత ఉద్యోగులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా అలుక కిషన్ మాట్లాడుతూ.. వెల్‌నెస్ సెంటర్ శాశ్వత భవనం కోసం అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా ఆధ్వర్యంలో పలు భవనాలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. త్వరలోనే వెల్‌నెస్ సెంటర్‌ను ఆహ్లాదకరమైన వాతావరణంలో శాశ్వత ప్రాతిపదికన నూతన భవనంలోకి మార్చుకుంటామని తెలియజేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, సభ్యులు భూమాగౌడ్, ఆశన్న, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ సంగీత

సిరికొండ: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతగా పని చేయాలని ఎంపీపీ మాలావత్ సంగీత అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి 30 మంది సర్పంచ్‌లకు గాను 9 మంది మాత్రమే హాజరయ్యారు. 12 మంది ఎంపీటీసీలకు గాను ఎంపీపీ, వైస్ ఎంపీపీతో పాటు మరో ఐదుగురు ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. వారిలో కొందరు సమావేశం ప్రారంభం కాగానే వెళ్లిపోయారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల రుణాలకు మా ఆధార్ నెంబర్లను అనుసంధానించామని, ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోవడం వల్ల మా వ్యక్తిగత సిబిల్ స్కోర్లు పడిపోతున్నాయని కొండాపూర్, సిరికొండ సర్పంచ్‌లు రమేష్, రాజారెడ్డిలు సభ దృష్టికి తెచ్చారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రాజన్న, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుణవీర్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది సమ్మె ప్రారంభం



డిచ్‌పల్లి: రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా డిచ్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కారోబార్లు, సిబ్బంది శుక్రవారం నిరవధిక సమ్మె ప్రారంభించారు. మండలపరిషత్ కార్యాలయం వద్ద టెంటు వేసి సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కారోబార్లను, బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా ప్రత్యేక హోదా కల్పించి కనీస వేతనం నెలకు రూ.21,500 లు చెల్లించాలని డిమాండ్ చేశారు. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

పెన్షన్‌లో ఆదాయ పన్ను కోతలు మానుకోవాలి



మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు, తదితరులు

నిజామాబాద్‌నాగారం: సంఘాలను సంప్రదించకుండా,వ్యక్తిగత అంగీకారం లేకుండా ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెల నుంచే పెన్షన్‌లో ఆదాయ పన్ను కోత విధించడాన్ని ఆల్ పెన్షనర్స్– రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు కె.రామ్మోహన్‌రావు తప్పుపట్టారు.శుక్రవారం నగరంలో ఆయన మాట్లాడుతూ...ఎవరెవరికి ఏమేమి మినహాయింపులు ఉన్నాయో తెలుసుకోకుండా నెలనెలా పెన్షన్‌లో కోత చేయడం సమంజసం కాదన్నారు. ముందుగా సమాచారం ఇచ్చి, వ్యక్తిగత అంగీకారం తీసుకొని మినహాయింపు చేయాలన్నారు. ఈ కోతలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని, త్వరలో తెలియజేస్తామన్నారు. ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్, కోశాధికారి ఈవీఎల్ నారాయణ, పెన్షనర్లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరి చెప్పాలి



మాట్లాడుతున్న నాగభూషణం మాదిగ

నిజామాబాద్‌నాగారం: ఎస్సీ వర్గీకరణపై బీఎస్పీ అధినేత్రి మాయావతి స్పష్టమైన వైఖరి చెప్పి తర్వాతే రాష్ట్రంలో అడుగుపెట్టాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి నాగభూషణం మాదిగ తెలిపారు. శుక్రవారం నగరంలోని ఆయన మాట్లాడారు. ఈ నెల 7న హైద్రాబాద్‌లో జరిగే బీఎస్పీ సభకు మాయావతి హాజరవుతున్నట్లు తెలిపారు. అందుకే వర్గీకరణమై వైఖరి తెలియజేయాలన్నారు. అలా చెయ్యకుండా రాష్ట్రానికి వస్తే మాదిగల ఆవేశం ఏంటో ఓట్ల రూపంలో చూపిస్తామని హెచ్చరించారు. ఎంఎస్‌పీ కో ఆర్డినేటర్ దల్లా సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కన్వీనర్ కనక ప్రమోద్ మాదిగ తదితరులున్నారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల సమ్మె



సుభాష్‌నగర్: న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపీఎస్) చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. నిజామాబాద్ డివిజన్‌కు చెందిన జేపీఎస్‌లు నగరంలోని ధర్నా చౌక్‌లో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలియజేశారు. మహిళా కార్యదర్శులు న్యాయమైన డిమాండ్లతో కూడిన ముగ్గులు వేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు పలు మండలాల కారోబార్లు, పంచాయతీ సిబ్బంది సంఘీభావం తెలియజేశారు.

ఓజేపీఎస్‌లు కూడా..

జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(ఓజేపీఎస్) కూడా డీపీవో జయసుధకు శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. జేపీఎస్‌లపాటు తాము కూడా సమ్మెకు వెళ్తున్నామని వారు పేర్కొన్నారు.

సిరికొండలో..



సిరికొండ: సిరికొండ, కొండాపూర్, పెద్దవాల్గోట్, చిన్నవాల్గోట్ సర్పంచ్‌లు రాజారెడ్డి, రమేష్, గంగాదాసు, రాజు, సిరికొండ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి జేపీఎస్‌లకు సంఘీభావం తెలిపారు. సర్పంచ్‌లు సమ్మె చేస్తున్న జేపీఎస్‌లకు రూ.8 వేలు విరాళంగా అందజేశారు. జేపీఎస్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీకాంత్, సుమన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్‌నాగారం: ఆల్ ఇండియా రెజర్ల సంఘం అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌సింగ్ దేశానికి పతకాలు తెచ్చిన రెజర్లను లైంగిక వేధింపులకు గురి చేశాడని ఆరోపిస్తూ అథ్లెటిక్స్ జాతీయ స్థాయి సీనియర్ క్రీడాకారుడు సయ్యద్ కైసర్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో బ్రిజ్ భూషణ్‌సింగ్ చిత్రపటాలు పట్టుకొని నిరసన తెలిపి చించివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశానికి పతకాలు తీసుకొచ్చిన క్రీడాకారులకు కనీస గౌరవం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో సర్దార్, సయ్యద్ కై సర్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు బీమా అభినందనీయం

ఖలీల్‌వాడి: కల్లు గీత కార్మికులకు సీఎం కేసీఆర్ రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించడం అభినందనీయమని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మూడవ గౌడ సంఘం అధ్యక్షులు స్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యాల్‌కల్ రోడ్‌లో గల మూడవ గౌడ సంఘంలో సర్వసభ్య సమావేశం జరిగింది. స్వామి గౌడ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మాకమన్నారు. సంఘం డైరెక్టర్లు సుమన్ గౌడ్, శ్యాంసుందర్ గౌడ్, కిషన్ గౌడ్, ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తా లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న ఏఐకేఎంఎస్ నేతలు

ధర్పల్లి: తడిసిన ధాన్యాన్ని కడ్తా లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. మండలంలోని దుబ్బాక, మైలారం, రామడుగు గ్రామాల్లో అకాల వర్షాల వల్ల రైతులు వందల ఎకరాల్లో పంటలను నష్టపోయారని పేర్కొన్నారు. ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి, నాయకులు శివయ్య, నారాయణ,బాగా రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

లక్ష్మీనర్సింహుల కల్యాణం



డిచ్‌పల్లి: లక్ష్మీ నర్సింహ స్వామి గోవిందా.. గోవిందా.. అంటూ భక్తులు భక్తిపారవశ్యంతో స్వామి వారి కల్యాణవేడుకల్లో పాల్గొన్నారు. ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో స్వామి వారి జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీలక్ష్మీనర్సింహుల కల్యాణ వేడుకలు కమణీయంగా జరిగాయి.

ఆలయాల్లో ఉత్సవాల సందడి



ఇందల్వాయి: మండలంలోని ఇందల్వాయి గంగమ్మ ఆలయం, నల్లవెల్లి తిరుమల వెకటేశ్వర స్వామి ఆలయాల్లో వార్షికోత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఇందల్వాయి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి బోనాలు ఊరేగించగా నల్లవెల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి జాతరలో భాగంగా రథోత్సవం నిర్వహించారు.

అయోధ్య రామాలయంలో అన్నదానం

నిజామాబాద్‌నాగారం: న్యాల్‌కల్ రోడ్డులో గల అయోధ్య రామాలయంలో రాజరాజేశ్వర పౌర్ణమి సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మంచిప్పలో గజ్జెలమ్మ ఉత్సవాలు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మంచిప్పలో వీడీసీ ఆధ్వర్యంలో గజ్జెలమ్మ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా రథాన్ని సుందరంగా ముస్తాబు చేసి పెద్దమ్మ ఆలయం నుంచి గజ్జెలమ్మ దేవాలయం వరకూ ఊరేగించారు. శనివారం గజ్జెలమ్మ దేవాలయం వద్ద జాతర ఉంటుందని పేర్కొన్నారు. సర్పంచి ఇందూరి సిద్ధార్థ, ఉపసర్పంచి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పాల్దా మహాలక్ష్మి ఆలయంలో పూజలు



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం పాల్దా గ్రామ మహాలక్ష్మి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్నారు.

నర్సింగ్‌పల్లిలో గంగమ్మ జాతర



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నర్సింగ్‌పల్లిలో గంగమ్మ జాతర శుక్రవారం జరిగింది. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగాజలంతో సాంప్రదాయ రీతిలో చేపల వలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామశివారులోని గంగమ్మ తల్లి ఆలయ శిఖరానికి జలంతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో రాములు, బాబు, సాయిలు, పోశెట్టి, శ్రీనివాస్, గణేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్ల రికవరీ

ఖలీల్ వాడి: నగరంలో ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన ఆరు మొబైల్ ఫోన్లను అందించినట్లు ఎస్‌హెచ్‌వో విజయ్ బాబు తెలిపారు. వీరంతా సీఈఐఆర్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

విద్యుత్ భద్రతా వారోత్సవాలపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: విద్యుత్ భద్రత, పొదుపు వారోత్సవాలపై నగరంలోని ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్ పలు కాలనీల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. నగర టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఈ మాట్లాడుతూ..గీజర్లకు బదులుగా సోలార్ ప్యానల్ పెట్టుకుంటే ఎలక్ట్రిసిటీ బిల్ తక్కువ వస్తుందన్నారు. విద్యుత్ పంప్ సెట్లకు కెపాసిటర్లు బిగించుకోవాలన్నారు. ఎక్కడైనా ఎలక్ట్రిసిటీ సర్వీస్ వైరు తెగిపోయి పడిపోయినప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి మాట్లాడకూడదన్నారు. ఏఈ సుమిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,700	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	57,812		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	4	8	క్యాప్సికం	40	60
బెండకాయ	30	50	గాజరుగడ్డ	20	30
జీరకాయ	30	50	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	15	30	దోసకాయ	15	30
జిర్రిసుకాయ	60	80	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	15	30
వంకాయ	25	50	గోబిపువ్వు	20	40
పాలకూర	40	60	బీట్‌రూట్	30	50
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్సిడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– ఉగ్రం–10.30
విరూపాక్ష –1.15,10.35
రామబాణం –4.30
పొన్నియిన్ సెల్వన్–2– 7.25

స్క్రీన్–2– గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ– 10.30 ,10.20
పొన్నియిన్ సెల్వన్–2 –1.30
ఉగ్రం –4.40,7.25

స్క్రీన్–3 –రామబాణం–10.30,7.30,10.30
గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ–1.20,4.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ(ఇంగ్లీష్) 3.15,6.30,9.45

స్క్రీన్–2– ఉగ్రం–10.00,4.15,10.30
రామబాణం –1.10,7.25

స్క్రీన్–3–ది కేరళ స్టోరీ(హిందీ),10.00,1.00 4.00,7.00,10.00

స్క్రీన్–4– ఇంగ్లీష్ మంజు(తెలుగు) 10.00
యాదగిరి అండ్ సన్స్–1.25
అరంగేట్రం–4.00
పొన్నియిన్ సెల్వన్–2,6.50 ,10.20

దేవి – పొన్నియన్ సెల్వన్ 2
నటరాజ్ – ఉగ్రం
లలితామహల్ – రామబాణం
విజయ్ – విరూపాక్ష